IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 156 of 2025
In
E.P.No. 31 of 2024
In
A.R.B No. 487 of 2014
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mrs.**JANGA SARITHA** & Others ...Jdrs

NOTICE

To
Jdr No.3 KATKOJWALA SAMBASHIVA RAO, S/o. RAMAMURTHY, Qr.No. D-684, Gandhinagar , Godavarikhani, Peddapalli Dist.
Jdr No.4 JANGA RAVINDER, S/o. MONDAIAH, Qr.No. D-689, Gandhinagar , Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 30.04.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- **S.SANJAY KUMAR**
Advocate for Award-Holder
Godavarikhani

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 158 of 2025
In
E.P.No. 45 of 2024
In
A.R.B No. 231 of 2014
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mr.Ch.VENKATESHAM & Others ...Jdrs

NOTICE

To
Jdr No.1 CHITYALA VENKATESHAM, S/o. POSHAM, Qr.No. T2-195, G.M.Colony Godavarikhani, Peddapalli Dist.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 30.04.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- **S.SANJAY KUMAR**
Advocate for Award-Holder
Godavarikhani

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE AT: GODAVARIKHANI
E.A. No. 154 of 2025
In
E.P.No. 40 of 2024
In
A.R.B No. 945 of 2014
Between:-
M/s.Margadarsi Chit Fund Pvt. Ltd., Ramagundam Branch ...Award Holder
AND
Mr.**MD.PASHA** & Others ...Jdrs

NOTICE

To
Jdr No.1 MOHAMMAD PASHA, S/o. ABDUL VAHAD, Q.No.E-47, A-Colony, Ramagundam, Dist: Peddapalli.
Jdr No.2 KUSAM SRIDHAR, S/o. RAJAMALLAIAH, Q.No.F-13, B-Colony, Ramagundam, Dist: Peddapalli.
Jdr No.3 BURRI SRINIVAS, S/o. JAMPANNA, Q.No.F-20, B-Colony, Ramagundam, Dist: Peddapalli.
Take notice that the above E.P. is filed against you and others for recovery of money. Several times notices were issued to you, but you have failed to receive the same. The above E.P. is posted on 24.04.2025 for your appearance. On that day you have to appear in person or through an advocate at 10.30 a.m., before the court referred above. Otherwise the case will be decided ex-parte.
(BY ORDER OF THE COURT)
Sd/- **S.SANJAY KUMAR**
Advocate for Award-Holder
Godavarikhani

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వేణు

ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ

అదనపు కలెక్టర్ వేణు

పెద్దపల్లి, మార్చి 26 : జిల్లాలో యాసంగి సీజన్ వరి ధాన్యం కొనుగోళ్లకు పటిష్ట కార్యాచరణ రూపొందించాలని అదనపు కలెక్టర్ దాసరి వేణు అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో ధాన్యం కొనుగోలుపై అధికారులతో సమావేశయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించేందుకు కావాల్సిన ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలన్నారు. కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కలెక్టర్ కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం సరఫరా చేయాలన్నారు. పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీకాంత్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి రాజేందర్, అధికారులు పాల్గొన్నారు.

బల్దియాలో విలీనమయ్యేనా?

- రామగుండం కార్పొరేషన్‌లో పలు గ్రామాలను కలుపాలని అసెంబ్లీ ఆమోద ముద్ర
- సందిగ్ధంలో విలీన గ్రామాల ప్రజలు
- ఆందోళనలకు సిద్ధమవుతున్న గ్రామస్తులు

రామగుండం నగరపాలక సంస్థ కార్యాలయం

కోల్‌సిటీ, మార్చి 26: రామగుండం నగరపాలక సంస్థ 93.87 చదరపు కిలోమీటర్ల విస్తీరణంలో ఉన్నది. కార్పొరేషన్‌కు అనుకుని రామగిరి మండలం వెంకట్రావుపల్లి, పాలకుర్తి మండలం ఎల్కలపల్లి గేట్, అంతర్గాం మండలం కుందనపల్లి జీపీ అక్బర్ నగర్, లింగాపూర్ గ్రామాలు ఉన్నాయి. గతంలోనే బీఆర్ఎస్ హయాంలో కుందనపల్లి గ్రామాన్ని కార్పొరేషన్‌లో విలీనం చేశారు. గ్రామస్తుల విన్నపం మేరకు అప్పటి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యేక చొరవ తీసుకొని తెలంగాణ తొలి సీఎం కేసీఆర్‌కు సమస్యను విన్నవించగా, కుందనపల్లిని కార్పొరేషన్‌లో విలీనం చేసే ప్రక్రియను విరమించుకున్నారు. ప్రస్తుతం అసెంబ్లీ సమావేశాల్లోనూ గతంలో ప్రతిపాదించినా గ్రామాలనే కార్పొరేషన్‌లో విలీనం చేస్తూ ఆమోదించారు. తమ ఆమోదం లేకుండానే ఎలా విలీనం చేస్తారంటూ ఆయా గ్రామాల ప్రజల ప్రశ్నిస్తున్నారు. అధిక శాతం మంది ప్రజలు గ్రామ పంచాయతీలో ఉండడానికే ప్రాధాన్యమిస్తున్నారు. కార్పొరేషన్‌లో విలీనమైతే ఉపాధిహామీ పథకాన్ని కోల్పోతామని వారు చెబుతున్నారు. ప్రస్తుతం ఆయా గ్రామాల్లో విలీన ప్రక్రియ చర్చనీయాంశంగా మారింది. అయితే గ్రామస్తుల నుంచి విముఖత వచ్చినా.. విలీనం చేస్తారా? అనే సందేహాలు నివృత్తి కావాల్సి ఉన్నది. ఎల్కలపల్లిగేట్, వెంకట్రావుపల్లి గ్రామాల ప్రజలు విలీనానికి వ్యతిరేకంగా ఆందోళనకు సిద్ధం అవుతున్నట్లు తెలిసింది.

గ్రామస్తుల పక్షాన నిలబడుతా

ప్రభుత్వానిది అనాలోచిత నిర్ణయం. మా గ్రామస్తుల పక్షాన నిలబడుతా. రాజకీయ స్వార్థం కోసం మా గ్రామాన్ని బలిచేయొద్దు. మా సాదకబాధలు గుర్తించి గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం విలీన ప్రక్రియను విరమించుకున్నది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం కూడా విలీనం చేయాలని చూస్తున్నది. ముమ్మాటికి తాము గ్రామ పంచాయతీలోనే ఉంటాం. మంత్రి శ్రీధర్‌బాబు పునరాలోచించి విలీనం జాబితా నుంచి మా వెంకట్రావుపల్లి గ్రామాన్ని తొలగించాలి. లేదంటే పార్టీకి రాజీనామా కూడా చేయడానికి సిద్ధంగా ఉన్నా.

- బత్తిని శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ మాజీ ఎంపీటీసీ (వెంకట్రావుపల్లి)

గ్రామ పంచాయతీలోనే ఉంచాలి

మా గ్రామస్తుల అభిప్రాయానికి విరుద్ధంగా కార్పొరేషన్‌లో విలీనం చేస్తే ఊరుకోం. ముమ్మాటికి గ్రామ పంచాయతీలోనే ఉంటాం. కలెక్టర్‌ను కలిసి తమ అభిప్రాయాన్ని వెల్లడిస్తాం. విలీనం ఆలోచన విరమించుకోవాలి. ఈ విషయమై స్థానిక ఎమ్మెల్యేను కూడా కలిసి విన్నవిస్తాం. గ్రామస్తుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకోకుండా ఎలా విలీనం చేస్తరు? గతంలోనే విలీనం చేస్తామంటే ఒప్పుకోలేదు. మళ్లీ ఇప్పుడు అదే ప్రయత్నం చేస్తున్నరు. కార్పొరేషన్‌లో ఎల్కలపల్లి గేట్ గ్రామాన్ని విలీనం చేయొద్దు.

- కొయ్యడ సధాకర్‌గౌడ్, ఎల్కలపల్లి గేట్

ఈజీ మనీ కోసం చోరీ

డీసీపీ పీ కరుణాకర్

వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ పీ కరుణాకర్

పెద్దపల్లి టౌన్, మార్చి26: పెద్దపల్లి పట్టణం పైడ బజారులోని బంగారం దుకాణంలో ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లిన మహిళను 24గంటల్లో పట్టుకున్నామని డీసీపీ పీ కరుణాకర్ పేర్కొన్నారు. బుధవారం రాత్రి ఏసీపీ కార్యాలయంలో ఏర్పాటు విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. కరీంనగర్ జిల్లా వీణవంక మండలం భేతిగల్‌కు చెందిన లోకిని తిరుమల(40) రెండు నెలలుగా కూనారం రోడ్డులో ఉంటూ ఎవరికీ అనుమానం రాకుండా పలు హోటల్‌లో పని చేస్తునట్లు నటించి ఈజీ మనీ కోసం పలు దొంగనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఈ క్రమంలో పైడ బజారులోని డీ కరుణాకర్ షాపు తాళం పగులగొట్టి 13తులాల బంగారు ఆభరణాలు, రూ.40వేలు ఎత్తుకెళ్లిందని చెప్పారు. రూ.12వేలు తన అవసరాలకు ఉపయోగించుకున్నదని, మిగతా రూ.28వేల నగదుతోపాటు బంగారాన్ని రీకవరి చేశామన్నారు. 24గంటల్లో కేసును ఛేదించిన ఏసీపీ కృష్ణ, సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్ఐలు లక్ష్మణరావు, మల్లేశ్, ఏఎస్ఐ తిరుపతి, కానిస్టేబుళ్లు ప్రభాకర్, అనిల్‌కుమార్, రాజు, రమేశ్‌ను డీసీపీ అభినందించారు.

ఉద్యాన పంటలతోనే రైతులకు అధిక ఆదాయం

రామగిరి, మార్చి 26: రైతులు కేవలం వరి సాగుకే పరిమితం గాకుండా ఉద్యాన పంటలపై కూడా దృష్టిపెట్టాలని ఉద్యాన విశ్వ విద్యాలయ విస్తరణ సంచాలకుడు డా.విజయ సూచించారు. ఈ మేరకు కృషి విజ్ఞాన కేంద్రంలో 13వ శాస్త్రీయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ముందుగా శాస్త్రవేత్తలు, అధికారులు కేవీకేలో సాగు చేస్తున్న పండ్ల తోటలు, కూరగాయల క్షేత్రాలను రైతులతో కలిసి సందర్శించారు. కేవీకే ప్రధాన శాస్త్రవేత్త డా.ఏ శ్రీనివాస్, శాస్త్రవేత్తల బృందం గతేడాది చేపట్టిన కార్యక్రమాలు, వచ్చే సంవత్సరం చేపట్టబోయే కార్యక్రమాలను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. డా.విజయ మాట్లాడుతూ, వ్యవసాయ పంటల సాగుతో పోల్చుకుంటే ఉద్యాన పంటలైన పండ్లు, కూరాగయలు, పూల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని సూచించారు. శాస్త్రవేత్తలు శ్రీధర్, సిద్ధి, డా. ఉషారాణి, వ్యవసాయ సంయుక్త సంచాలకులు అంజనీ దేవి, నాబార్డ్ ఏజీఎం జై ప్రకాశ్, డీఆర్డీఏ పీడీ కలిందిని, జిల్లా పశు పోషణాధికారి శంకర్, జిల్లా సంక్షేమ అధికారి వేణు, వ్యవసాయ అధికారులు శ్రీకాంత్, రామకృష్ణ, ఉద్యాన అధికారి జ్యోతి పాల్గొన్నారు.

మౌలిక వసతులు ఏర్పాటు చేయాలి: ఆర్డీవో

పెద్దపల్లి టౌన్, మార్చి 26 : ప్రభుత్వం త్వరలో తీసుకువచ్చే మట్టి పాలసీకి అనుగుణంగా ఇటుక బట్టి వ్యాపారులు నడుచుకోవాలని ఆర్డీవో బొద్దుల గంగయ్య ఇటుక బట్టి వ్యాపారులను ఆదేశించారు. బుధవారం అమర్‌చంద్ కల్యాణ మండపంలో ఇటుక బట్టి యజమానులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మాట్లాడారు. ప్రభుత్వం విడుదల చేసే మట్టి పాలసీ ప్రకారం.. ఇటుక బట్టి వ్యాపారులు డీడీలు తీసి నిబంధనల మేరకు క్యూబిక్ మిటర్ లెక్కన ఖరీదు కట్టి మట్టిని తీసుకెళ్లాలని తెలిపారు. ఇటుక బట్టిల్లో కార్మికులకు కనీస వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం విధించే నిబంధనలు పాటించాలని సూచించారు. జిల్లా పంచాయతీ అధికారని వీరబుచ్చయ్య, మైనింగ్ అధికారి శ్రీనివాస్, అసిస్టెంట్ లేబర్ అధికారి హేమలత, తహసీల్దార్ చంద్రయ్య, సీఐలు ప్రవీణ్‌కుమార్, సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

'ఆదివాసీలపై దమనకాండ నిలిపివేయాలి'

పెద్దపల్లి టౌన్, మార్చి 26 : కేంద్ర ప్రభుత్వం అడవుల్లోని కోట్ల సంపదను కార్పోరేట్ శక్తులకు కట్టాబెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని దీనిలో భాగంగానే ఆదివాసీలపై దమన కాండ ప్రదర్శిస్తుందని దీన్ని వెంటనే నిలిపివేయాలని ఫౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేధిక ఆధ్వర్యంలో సన్నాహాక సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ లక్ష్మణ్ మాట్లాడారు. ఏప్రిల్ 20న, ఉమ్మడి కరీంనగర్‌లో ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేధిక ఆధ్వర్యంలో బహిరంగ సభను విజయవంతం చేయాలని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా వీక్షణం ఎడిటర్ ఎన్.వేణుగోపాల్, కవి.రచయిత అల్లం రాజయ్య, ఫౌర హక్కుల సంఘం నాయకులు హాజరుకానున్నారని తెలిపారు. ఇక్కడ నాయకులు ఫౌర హక్కుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నక్క నారాయణ, విరసం, ప్రజా ఫ్రంట్, కార్మిక సంఘాల నాయకులు, సీపీఐ, ప్రజా సంఘాల నాయకులు బాలసాని రాజయ్య, గుమ్మడి కుమారస్వామి, ముడిబడుగుల మల్లయ్య, విరోద్, రాయమల్లు, గుమ్మడి వెంకన్న, బాపు, కే.విశ్వనాథ్, వెల్తూరు సదానందం, రవీందర్, జూపాక శ్రీనివాస్, రత్నకుమార్, సదానందం, బొడ్డుపల్లి రవి పాల్గొన్నారు.

ఉత్పత్తిలో రికార్డు బ్రేక్ చేసిన 11 ఇంక్లైన్

గోదావరిఖని, మార్చి 26 : సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే 11 ఇంక్లైన్ గని బొగ్గు ఉత్పత్తిలో రికార్డు బ్రేక్ చేసింది. 65,100 టన్నుల బొగ్గు డిస్పాచ్ టార్గెట్‌లో ఆరు రోజులు ముందుగానే 66,901.82 టన్నుల బొగ్గును డిస్పాచ్‌తో 103 శాతంకు చేరినట్లు ఆర్జీ-1 అధికార ప్రతినిధులు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. నిర్ధేశించిన బొగ్గును ముందస్తుగా డిస్పాచ్ చేసిన గని అధికారులు, ఉద్యోగులను ఈ సందర్భంగా ఆర్జీ-1 జీఎం లలిత్‌కుమార్ అభినందించారు.

జీడీకే 2,2ఏను పరిశీలించిన డీడీఎంఎస్

గోదావరిఖని, మార్చి 26 : సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే 2,2ఏ ఇంక్లైన్‌ను బుధవారం డీడీఎంఎస్ బీ వెంకన్న పరిశీలించారు. గనిలోని ఎస్ఎస్ 13/2 ప్యానెల్ పని స్థలాన్ని తనిఖీ చేశారు. పైకప్పు, సైడ్లకు రక్షణ చర్యలు గమనిస్తూ పటిష్టమైన సపోర్టు చేయాలని అధికారులకు, సూపర్‌వైజర్లకు సూచించారు. అనంతరం గనికి సంబంధించిన సర్వే రికార్డులను పరిశీలించారు. గని అధికారులు చంద్రశేఖర్, రమేశ్‌బాబు, ఎస్కే అల్లావుద్దీన్, డీ వెంకటేశ్వర్లు ఉన్నారు.

జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించాలి

యైటింక్లయిన్ కాలనీ, మార్చి 26 : సింగరేణి ఆర్జీ-2 ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్‌మెంట్లలో ఐదేళ్లుగా యాక్టింగ్ క్లర్కులుగా పని చేస్తున్న జనరల్ మజ్దూర్లను జూనియర్ అసిస్టెంట్లుగా ఉద్యోగోన్నతి కల్పించాలని బుధవారం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులకు వినతిపత్రం అందజేశారు. ఈ విషయమై యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి తప్పకుండా ఉద్యోగోన్నతులు అమలయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు ప్రకాశ్, రవీందర్, అన్నారావు, సాంబశివరావు, మహేందర్, లోకేశ్, విక్రమ్, సమత, కావ్య, జయ, దేవేందర్, రాంసాగర్, తిరుపతి, సంతోష్ తదితరులున్నారు.

భూ ఆక్రమణలపై పకడ్బందీ చర్యలు : కలెక్టర్

మంథని/ముత్తారం, మార్చి 26 : ప్రభుత్వ భూముల సంరక్షణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. బుధవారం మంథనిలో కలెక్టర్ పర్యటించారు. ముందుగా మంథనిలో పద్మశాలీ వీధిలో నూతనంగా నిర్మిస్తున్న మున్సిపల్ కార్యాలయ భవన నిర్మాణ పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆనంతరం ఆర్డీవో కార్యాలయాన్ని సందర్శించడంతో పాటు అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ రహదారి 163జీ కింద ముత్తారం మండలం లక్కారంలో సేకరించిన భూముల్లో ఉన్న నిర్మాణాలకు సంబంధించిన నగదు నిర్వాసితులకు చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ భూముల సంరక్షణకు చర్యలు తీసుకొని పెన్సింగ్ ఏర్పాటు చేయాలన్నారు. అదే విధంగా ముత్తారం మండలం దర్యాపూర్ ఆదర్శ పాఠశాల వసతి గృహాన్ని పరిశీలించారు. అదే విధంగా ముత్తారం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని, ఆన్‌లైన్ దరఖాస్తులను సకాలంలో

మంథని: అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో సురేశ్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని ఇన్‌చార్జి తహసీల్దార్ గిరి తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే చర్యలు

కాల్వశ్రీరాంపూర్, మార్చి 26 : ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ భూములను బుధవారం పరిశీలించారు. భూములు ఎక్కడైనా ఖజ్జా చేస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ జగదీశ్వర్‌రావును ఆదేశించారు.

వడదెబ్బ బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

పెద్దపల్లి, మార్చి 26 : వేసవిలో ప్రజలు వడదెబ్బ భారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే అరుణశ్రీ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎండల తీవ్రత దృష్ట్యా చేసుకోవాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు నియంత్రణ ప్రణాళికపై అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్రంలోనే అత్యధికంగా ఉష్ణోగ్రతల నమోదు జిల్లాలో పెద్దపల్లి మూడో స్థానంలో ఉందని, ప్రజలు వడ గాల్పుల భారిన పడకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలన్నారు. ఎండ తీవ్రతతో శరీరంలో నీటి శాతం తక్కువైతే ప్రజలకు వడ దెబ్బ తగిలే అవకాశం అధికంగా ఉంటుందన్నారు. మధ్యాహ్న సమయంలో బయటకు వెళ్లకుండా ఉండడం ఉత్తమమని పేర్కొన్నారు. జాతీయ ఉపాధి హామీ పనుల పని వేళలు మార్చాలని సూచించారు. అలాగే రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మిషన్ భగీరథ ఈఈ గంగాధర శ్రీనివాస్, డీపీవో వీరబుచ్చయ్య, డీఎంహెచ్‌వో అన్న ప్రసన్నకుమారి, డీఈవో మాధవి, డీఆర్డీవో కాళిందిని, జిల్లా సంక్షేమ అధికారి వేణుగోపాల్ రావు, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఖనిలో న్యాయవాదుల నిరాహార దీక్ష

ఫర్టిలైజర్‌సిటీ : హైదరాబాద్ చంపాపేటలో ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని నడిరోడ్డుపై దారుణంగా హత్యచేసిన దోషులను వెంటనే అరెస్ట్ చేయాలని, న్యాయవాది రక్షణ చట్టం తీసుకోవాలని, 41ఏ సీఆర్పీసీ(బీఎన్ఎస్ఎస్ 30(3)ని అమెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ గోదావరిఖని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కోర్టు ఎదుట న్యాయవాదులు రిలే నిరహార దీక్ష చెపట్టారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తౌటం సతీశ్ దీక్ష పరులకు పూలమాల వేసి దీక్ష శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. రోజురోజుకు న్యాయవాదులపై దాడులు పెరిగిపోతున్నాయని, బాధ్యులపై చట్టరిత్యా రక్షణ చట్టాన్ని ఈ అసెంబ్లీ సమావేశంలో బిల్లు ప్రవేశ పెట్టాలన్నారు. బార్ అసోసియేషన్ నాయకులు సీనియర్, జూనియర్ న్యాయవాదులు గోసికప్రకాశ్, ఇరుగురాల మహేందర్, సంతోశ్, గొర్రె రమేశ్, కిషన్‌రావు, చందాల శైలజ, అంజయ్య, రవీంద్ర, శ్రీధర్, వెంకటేశ్వర్లు, కిరణ్, రాజ్‌కుమార్ ఉన్నారు.

రైతుల సంక్షేమమే లక్ష్యం

కాల్వశ్రీరాంపూర్, మార్చి 26 : పాడి రైతుల సంక్షేమమే ధ్యేయమని ఏఎంసీ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి అన్నారు. కాల్వశ్రీరాంపూర్ ఏఎంసీ ఆధ్వర్యంలో మండలంలోని తారుపల్లిలో బుధవారం పశువైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేసి, మందులు రైతులకు అందజేశారు. మార్కెట్ కార్యదర్శి ప్రేమ్‌కుమార్, పశువైద్యాధికారి సురేశ్, వైస్ చైర్మన్ రాజమల్లు, మార్కెట్ సిబ్బంది రాజయ్య, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు సదయ్య, కొమురయ్యగౌడ్, సతీశ్, నాయకులు మొండయ్య, శివరామకృష్ణ, పశువైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

వారసంత వేలం పాట

జూలపల్లి, మార్చి 26 : జూలపల్లిలోని వారసంత నిర్వహనకు బుధవారం పంచాయతీ కార్యాలయంలో వేలం పాట ఏర్పాటు చేశారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మామిడిశెట్టి శ్రీనివాస్ రూ. 71 వేలకు వారసంత దక్కించుకున్నారు. ఎంపీవో అనిల్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఖాజ పాల్గొన్నారు.

జీవితంపై విరక్తి చెంది ఒకరి బలవన్మరణం

పాలకుర్తి, మార్చి 26: కొత్తపల్లి గ్రామానికి చెందిన గుంపుల తిరుపతి(50) కొడుకు ఆరేండ్ల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి తిరుపతి మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఇటీవల అనారోగ్యం బారినపడ్డాడు. జీవితంపై విరక్తిచెంది మంగళవారం సాయంత్రం గడ్డిమందు తాగాడు. కుటుంబ సభ్యులు కరీంనగర్‌కు తరలించగా, చికిత్సపొందుతూ మృతి చెందాడు. తిరుపతి భార్య స్వరూప ఫిర్యాదు మేరకు ఎస్ఐ దర్యాప్తు చేస్తున్నామని బసంత్‌నగర్ ఎస్ఐ స్వామి తెలిపారు.

కాంట్రాక్ట్ కార్మికుడు ..

ఫర్టిలైజర్‌సిటీ, మార్చి 26: గోదావరిఖని గాంధీనగర్‌కు చెందిన అవాంఛ శివశంకర్(42) అనే ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుడు బుధవారం ఇంట్లో ఊరేసుకోని ఆత్మహత్య చేసుకున్నాడు. వన్‌టౌన్ ఎస్ఐ భీమేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. శివశంకర్ తండ్రి చనిపోయినప్పటి నుంచి మానసికంగా ఒత్తిడికి గురై ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో జీవితంపై విరక్తితో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శివశంకర్ భార్య ఫిర్యాదు మేరకు ఎస్ఐ కేసు దర్యాప్తు చేపట్టారు.

డీఈవో ఆకస్మిక తనిఖీ

జూలపల్లి, మార్చి 26 : జూలపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పదో తరగతి వార్షిక పరీక్షా కేంద్రాన్ని బుధవారం జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుంచి 243 మంది విద్యార్థులు గణితం శాస్త్రం పరీక్షలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా డీఈవో తరగతి గదులు, వసతులు, సిబ్బంది పనితీరు, పరిసర ప్రాంతాలు పరిశీలించారు. అధికారులు, ఇన్విజిలేటర్లకు పలు సూచనలిచ్చారు. చీఫ్ సూపరింటెండెంట్ దేవేందర్, డీవో సత్యం ఉన్నారు.

ఆర్థిక సాయం

కాల్వశ్రీరాంపూర్, మార్చి 26 : మండలంలోని చిన్నరాత్‌పల్లికి చెందిన బందెల రాజశేఖర్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. విషయం తెలుసుకున్న చిన్న స్నేహితులు బుధవారం పరామర్శించి, రూ. 18 వేల నగదు సాయం చేసి, ధైర్యం చెప్పారు. పెద్దవేన రాజు, జాలిగం రమేశ్, తనుగుల నవీన్, నాగుల మల్యాల కిషన్, ఆహ్మద్‌పాషా, కోట లింగమూర్తి ఉన్నారు.

ఉచిత శిక్షణకు ఎంపిక

పెద్దపల్లి, మార్చి 26 : ఆర్మీ రిక్రూట్మెంట్ లో రాత పరీక్ష, ఫిజికల్ టెస్టుకు ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత గల అభ్యర్థులకు ఫిజికల్, మెడికల్ టెస్ట్ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ కోయ శ్రీ హర్ష బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని నిరుద్యోగ యువతను ఉద్యోగులుగా తీర్చిదిద్దాలని సంకల్పంతో ఈ నెల 26 సెంటినరీకాలనీలోని రాణి రుద్రమదేవి స్టేడియంలో దేహదారుఢ్య, మెడికల్, రాత పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మురుగు కాలువల్లో చెత్తవేయద్దు

పెద్దపల్లి, మార్చి 26 : మురుగు కాల్వల్లో చెత్త, ప్లాస్టిక్ కవర్లు వేయొద్దని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ సూచించారు. బుధవారం శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా పలు వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణ పరిశుభ్రతలో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలన్నారు. అనంతరం అమర్‌నగర్ నుంచి పెద్దమసీద్ వరకు జరుగుతున్న అమృత్-2 పైప్ లైన్ పనులు పరిశీలించి, సూచనలు చేశారు. ఏఈ సతీశ్, వార్డు ఆఫీసర్ సుధీర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ బండి అనిల్ కుమార్, మున్సిపల్ సిబ్బంది అనిల్, మధు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంలో ప్రాతినిధ్య సంఘాలు విఫలం

గోదావరిఖని, మార్చి 26: సింగరేణి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాలు విఫలమవుతున్నాయని సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి పేర్కొన్నారు. బుధవారం యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కంపెనీలో సుదీర్ఘకాలంలో ప్రాతినిధ్య సంఘాలతో స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించినా ఇప్పటి వరకు ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. పలు సమస్యలపై కమిటీ పేరిట కాలయాపన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 28 నుంచి 30 వరకు జార్ఖండ్ రాష్ట్రంలో జరుగు ఆల్ ఇండియా కోల్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ 11వ మహాసభలో సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను చర్చించనున్నట్లు తెలిపారు. యూనియన్ నాయ